RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్ | తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 363 | శనివారం 18 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# మీ మనస్సాక్షి చెప్పిందే వినండి..

## మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వండి: మోదీ



ఇంటర్నెట్ డెస్క్:

మహిళా సాధికారత దిశగా కేంద్రం మరో కీలక ముందడుగేసింది. ఈ మేరకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు.

మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు.



### ఇది మహిళా బిల్లు కాదు,

## 2023లోనే బిల్లును ఆమోదించాం: రాహుల్

2 లో..

ఇది మహిళా బిల్లు కాదని, 2023లోనే బిల్లును పార్లమెంటులో ఆమోదించడం జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల మ్యాప్‌ను మార్చే ప్రయత్నాలు బీజేపీ చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కంటే మను వాదం అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటిషన్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ శుక్రవారంనాడు పాల్గొంటూ, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యం కొల్లకొడుతున్నారని, జరుగుతోందని విమర్శలు గుప్పించారు.



## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం: ఎంపీ శశిథరూర్

పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ ప్రక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది.

2



2

## డీలిమిటేషన్‌తో సౌత్ వాయిస్ తగ్గుతుంది

డీలిమిటేషన్‌పై కేంద్రం వైఖరి కరెక్ట్ కాదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు( వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సీట్లు పెరిగితే ప్రస్తుతం నార్త్ రాష్ట్రాలకు – సౌత్ రాష్ట్రాలకు ఉన్న గ్యాప్ డబుల్ అవుతుందని చెప్పారు.

### కాళేశ్వరం ప్రాజెక్టుపై మా ప్రభుత్వానికి ఎలాంటి

## దురుద్దేశం లేదు: మంత్రి ఉత్తమ్

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు.గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

వార్త 2లో



### శాశ్వతంగా అధికారంలో ఉండాలని

## బీజేపీ కుట్ర: ప్రొ కోదండరాం

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండ రాం తెలిపారు. ఎంతో మంది ప్రాణ త్యాగం చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్షలను బీజేపీ సీనియర్ నేతలు సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ అర్థం చేసుకున్నారని చెప్పారు. తేజస్వీ సూర్యని బీజేపీ నేతలు వెనకేసుకు రావడం బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగానే తెలంగాణ ఏర్పాటైందని చెప్పారు.

వార్త 2లో



### తెలంగాణ ఉద్యమాన్ని

## వ్యతిరేకించిన వ్యక్తి రేవంత్ రెడ్డి: కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలి దానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు.

వార్త 2లో



2



## ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో బాంబు కలకలం.. భయాందోళనలో ప్రయాణికులు..

## మూడేళ్లుగా దేశంలో జనగణన ప్రక్రియ ఎందుకు చేపట్టలేదు: డింపుల్ యాదవ్

ఢిల్లీ:

సర్వ సమ్మతితోనే మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిందని లోక్ సభ సభ్యురాలు డింపుల్ యాదవ్ తెలిపారు. నిజంగా కేంద్రం మహిళల సశక్తికరణ చేయాలని భావిస్తోందా? అని ప్రశ్నించారు. శుక్రవారం లోక్ సభలోశ్రీ మహిళా రిజర్వేషన్ల కీలక బిల్లుపై చర్చజరిగింది. ఈ సందర్భంగా డింపుల్ యాదవ్ మాట్లాడారు. 2023 లో బిల్లు ఆమోదం వేళ జనగణన చేపతామని చెప్పారని, జనగణన చేపట్టాలని సమాజ్ వ్యాదీ పార్టీ చెబుతూ వస్తోందని డింపుల్ యాదవ్ తెలియ జేశారు. మూడేళ్లుగా దేశంలో జనగణన ప్రక్రియ ఎందుకు చేపట్టలేదని సభను ప్రశ్నించారు. జన గణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్నారని అన్నారు. 2024లో ఎన్డిఏ సర్కారు ఏర్పడిన తర్వాత ఎందుకు జనగణన చేపట్టలేదని, జనగణన గురించి ప్రశ్నిస్తే ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతుందని చెప్పారని అన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలు 2029 వరకు ఆలస్యమయ్యేవి కావని డింపుల్ యాదవ్ పేర్కొన్నారు.



# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం: ఎంపీ శశిథరూర్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ ప్రక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది. అయితే డీలిమిటేషన్ బిల్లును ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఇవాళ(శుక్రవారం) రెండో రోజు కూడా డీలిమిటేషన్ బిల్లుపై చర్చ జరుగుతోంది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలు నష్టం జరగదని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, వారి మాటలకు విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు రూపొందించారని ఆయన విమర్శించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా మరింత నష్టపోతాయని శశిథరూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం మంచిదేనని, అయితే దీని అమలకు 2011 జనాభా లెక్కలకు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు ముడిపెట్టడారని ఆయన విమర్శించారు. ఇవాళ లోక్‌సభలో జరుగుతోన్న డీలిమిటేషన్‌పై చర్చలో ప్రతిపక్షాల తరఫున శశిథరూర్ మాట్లాడుతున్నారు. మరోవైపు లోక్ సభలో ఈ మూడు బిల్లుల ఓటింగ్ ఉత్కంఠ రేపుతోంది. ఇవాళ సాయంత్రం 4 గంటలకు స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ చేపట్టనున్నారు. విపక్షాల్లోని పలు పార్టీలతో ఎన్డీయే నేతలు మంతనాలు చేస్తున్నారు. మరోవైపు ఓటింగ్ వేళ ఇండియా కూటమి వ్యూహరచన చేపట్టింది. ఇండియా కూటమికి భేటీకి ఆర్జేడీ హాజరుకావడంతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక్కొక సభ్యుడు ఉన్న పార్టీలను కూడా ఈ కూటమి సంప్రదిస్తోంది.



## ఇది మహిళా బిల్లు కాదు, 2023లోనే బిల్లును ఆమోదించాం: రాహుల్

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇది మహిళా బిల్లు కాదని, 2023లోనే బిల్లును పార్లమెంటులో ఆమోదించడం జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల మ్యాప్‌ను మార్చే ప్రయత్నాలు బీజేపీ చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కంటే మను వాదం అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటిషన్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ శుక్రవారంనాడు పాల్గొంటూ, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యం కొల్లకొడుతున్నారని, అధికారంలో దళిత హిందువులకు షేర్ లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలు భయపడాల్సిన పని లేదని, ప్రభుత్వం వారి హక్కులను లాక్కునేందుకు తాము అనుమతించమని అన్నారు. ఓబీసీలను దూరంగా ఉంచి, వారి హక్కులను కొల్లగొట్టేందుకే కులగణను బైపాస్ చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోందని తప్పుపట్టారు. మహిళా బిల్లు ముసుగులో ఎలక్టోరల్ మ్యాప్‌ను మార్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని రాహుల్ ఆరోపించారు. సమాజంలో దళితులు, ఓబీసీలు, వారి మహిళల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారనేది అందరికీ తెలుసునని అన్నారు. తల్లులుగా, చెల్లెళ్లుగా సమాజంలో మహిళలది కీలక పాత్ర అని రాహుల్ కొనియాడారు. తన నానమ్మ ఇందిర వల్లే ధైర్యం, ఆత్మవిశ్వాసం తనలో పెరిగాయని, నిజం గురించి మాట్లాడేందుకు తాను ఎప్పుడూ భయపడనని చెప్పారు. తన సోదరి ప్రియాంక గాంధీ సహా సభలో చాలా మంది మహిళల గురించి గొప్పగా మాట్లాడారని అన్నారు. మహిళలకు దేశ ఛోదక శక్తి అని ప్రధాని చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. తమ ఇద్దరికీ ఎలాంటి 'వైఫ్ ఇష్యూస్' లేవని చమత్కరించారు.

## డీలిమిటేషన్‌తో సౌత్ వాయిస్ తగ్గుతుంది

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

డీలిమిటేషన్‌పై కేంద్రం వైఖరి కరెక్ట్ కాదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు( వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సీట్లు పెరిగితే ప్రస్తుతం నార్త్ రాష్ట్రాలకు – సౌత్ రాష్ట్రాలకు ఉన్న గ్యాప్ డబుల్ అవుతుందని చెప్పారు. సీట్ల పెంపుపై కమిషన్ వేయాలని.. అన్ని రాష్ట్రాల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై అఖిలపక్షం పెట్టాలన్నారు. దేశ భక్తితో కూడిన వైఖరి కాదని... దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర ఇది అంటూ మండిపడ్డారు. నార్త్ రాష్ట్రాల బలంతో శాశ్వతంగా కుర్చీలో కూర్చునే కుట్ర ప్రధాని మోదీ చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ చేసే డీలిమిటేషన్ వల్ల సౌత్ రాష్ట్రాలకు 66 సీట్లు పెరిగితే – నార్త్ రాష్ట్రాలకు 190 సీట్లు దాటుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. 50 శాతం ప్రకారం సీట్ల పెంపు చేస్తే భవిషత్తులో దక్షిణ రాష్ట్రాల అవసరం లేకుండా పోతుందన్నారు. 1970లో ఇందిరా గాంధీ – వాజ్‌పేయి హయాంలో ప్రయత్నం చేసి గొడవ వద్దని వదిలేశారని గుర్తుచేశారు. బీజేపీ చేసే డీలిమిటేషన్ వల్ల సౌత్ రాష్ట్రాలు ప్రత్యేక దేశం కావాలని డిమాండ్ చేసే పరిస్థితి ఉంటుందన్నారు. ఇదే పద్ధతి ఉంటే సౌత్ రాష్ట్రాలు కేవలం ఓట్లు వేయడానికి మాత్రమే అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి జీడీపీ అని లెక్కలు వేస్తున్నారని.. అలా వేసినా అక్కడే లాభం జరిగే అవకాశం ఉంటుందని సాంబశివరావు పేర్కొన్నారు. దక్షిణ రాష్ట్రాల వాయిస్ ఇప్పుడు తక్కువగా ఉందని.. సీట్లు పెరిగితే పూర్తిగా తగ్గుతుందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు మౌనంగా ఉన్నారని... భవిష్యత్తులో సౌత్ రాష్ట్రాలతో కలిసి రావాల్సిందే అని అన్నారు. 2026 జనాభా లెక్కల తర్వాత సీట్ల పెంపు చేస్తామన్న కేంద్రం ఇప్పుడే ఎందుకు హరీబరీ చేస్తోందని ప్రశ్నించారు. మహిళల ఓటు బ్యాంకు కోసం మోదీ కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై మా ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదు: మంత్రి ఉత్తమ్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో బాంబు కలకలం.. భయాందోళనలో ప్రయాణికులు..

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మెట్రో స్టేషన్లలో ఒకటైన ఉప్పల్ మెట్రో స్టేషన్‌కు ఈరోజు(శుక్రవారం) బాంబు బెదిరింపు వచ్చింది. ఈ ఘటన భాగ్యనగరంలో తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి వచ్చిన బెదిరింపు కాల్‌తో పోలీసులు, మెట్రో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఈ విషయం తెలిసి ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

ఏం జరిగిందంటే..?

సాధారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఉప్పల్ మెట్రో స్టేషన్ వేలాది మంది ప్రయాణికులతో కిటకిటలాడుతుంటుంది. ఈ క్రమంలోనే పోలీసు కంట్రోల్ రూంకు ఓ అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఉప్పల్ మెట్రో స్టేషన్ ఆవరణలో బాంబు పెట్టామని, అది కాసేపట్లో పేలిపోతుందని ఆగంతకుడు బెదిరించాడు. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా మెట్రో సెక్యూరిటీ విభాగం ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు స్టేషన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.

రంగంలోకి బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్..

బెదిరింపు కాల్ వచ్చిన వెంటనే బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ స్టేషన్‌కు చేరుకున్నాయి. స్టేషన్ లోపల ఉన్న డస్ట్ బిన్లు, పార్కింగ్ ఏరియా, టికెట్ కౌంటర్ల వద్ద నిశితంగా తనిఖీలు చేపట్టారు. భద్రతా కారణాల దృష్ట్యా, స్టేషన్లో ఉన్న ప్రయాణికులను వెంటనే బయటకు పంపించివేశారు. కాసేపు మెట్రో రైళ్ల రాకపోకలను కూడా నిలిపివేసినట్లు సమాచారం. అనుమానాస్పద బ్యాగులు లేదా వస్తువుల కోసం ప్రతి అంగుళాన్ని పోలీసులు తనిఖీ చేశారు.

## శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర: ప్రొ కోదండరాం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండ రాం తెలిపారు. ఎంతో మంది ప్రాణ త్యాగం చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్షలను బీజేపీ సీనియర్ నేతలు సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ అర్థం చేసుకున్నారని చెప్పారు. తేజస్వీ సూర్యని బీజేపీ నేతలు వెనకేసుకు రావడం బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగానే తెలంగాణ ఏర్పాటైందని చెప్పారు. పదే పదే తెలంగాణను కించ పరచడం పద్ధతి కాదంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ప్రొ. కోదండ రాం విలేకర్లతో మాట్లాడుతూ.. ఏ మాత్రం సందర్భం లేకుండా తెలంగాణ ఏర్పాటుపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ తేజస్వీ సూర్యపై మండిపడ్డారు. రాజ్యాంగంలోని ఆర్టికల్–3 ప్రకారం రాష్ట్రాల కూర్పు జరుగుతుందని వివరించారు. ఏ మాత్రం అవగాహన లేకుండా బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులకు తెలంగాణ ఏర్పాటుకు ముడి పెడుతూ తేజస్వీ సూర్య విమర్శలు చేశారని విమర్శించారు. బీజేపీ ఎంపీ మాట్లాడుతుంటే.. కేంద్ర మంత్రులు కూడా ఆయన్ని నిలువరించక పోవడం బాధాకరమన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి సంబంధించిన బిల్లుకు బీజేపీ నేతలు సుష్మా స్వరాజ్, వెంకయ్య నాయుడు మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ విషయం అర్థం చేసుకోకుండా.. తేజస్వీ సూర్య మాట్లాడటం బాధాకరమన్నారు. తెలంగాణను విమర్శించే విధంగా తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఖండించక పోవడం శోచనీయమని పేర్కొన్నారు. తేజస్వీ సూర్య వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అతడిపై చర్యలు తీసుకోవాలని బీజేపీలోని సీనియర్లకు స్పష్టం చేశారు. డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందితే.. రాష్ట్రాలకు సంబంధించిన సీట్లను జనాభా ప్రాతిపదికన కేటాయిస్తారని ప్రొ. కోదండ రాం తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారమా?.. 2026 జనాభా లెక్కల ప్రకారమా? ఈ డీలిమిటేషన్ చేస్తుంది అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉత్తరాది, దక్షిణాది మధ్య అసమతుల్యత, తారతమ్యాలు ఈ డీలిమిటేషన్ చూపిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాలకు అర్థవంతమైన భాగస్వామ్యం ఉండాలని.. లేకంటే గొడ్డలి పోట్టు లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ప్రయోజనాలను మర్చిపోయి డీలిమిటేషన్ బిల్లు తీసుకురావడం బాధాకరమన్నారు. డీలిమిటేషన్, సీట్ల ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీట్ల పెంచుకుని శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ బలంగా ఉన్న రాష్ట్రాల్లో సీట్లు పెంచుకుని.. ఆధిపత్యాన్ని పెంచుకోవాలని చూస్తోందని ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ రిజర్వేషన్స్ బిల్లును కేంద్రం తొక్కి పెట్టిందని గుర్తు చేశారు. మే12వ తేదీన తెలంగాణ జన సమితి ప్లీనరీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్లీనరీ వేదికగా తమ భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ పోస్టర్స్‌ను ప్రొ. కోదండ రాం ఆవిష్కరించారు.

## తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి రేవంత్ రెడ్డి: కేంద్ర మంత్రి బండి సంజయ్

న్యూఢిల్లీ,

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెన్నక్కి తగ్గారని.. దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.




## మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది : కిషన్ రెడ్డి

ఢిల్లీ : అన్వేషనేత్రం ప్రతినిధి

డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ దురేద్దేశంతో పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, సౌత్, నార్త్ మధ్య యుద్ధం జరగుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగకుండా డీలిమిటేషన్ న్యాయమా? అన్యాయమా? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. దక్షిణాది రాష్ట్రాల సెంటిమెంట్ గుర్తించి 50 శాతం సీట్ల పెంపుపై నిర్ణయం తీసుకుందని, మహిళా రిజర్వేషన్లు వస్తే కొత్త నాయకత్వం వస్తుందని కాంగ్రెస్ భయమని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి హైబ్రిడ్ ఫార్ములా కాదని..ఎమ్ఐఎం హైబ్రిడ్ ఫార్ములా అని ఎద్దేవా చేశారు. ఎంఐఎంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, మహిళలు రాజకీయాల్లో ఉండకూడదనేది ఎంఐఎం పాలసీ అని మండిపడ్డారు. హైదరాబాద్ లో తమ సీట్లు పోతాయని ఎంఐఎం భయమని, తెలంగాణ విభజనపై తన వ్యాఖ్యలు తప్పని లోక్ సభ సభ్యుడు తేజస్వి సూర్య ఒప్పుకున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకుంటే.. దేశ చరిత్రలో హీనులుగా మిగిలిపోతారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మోడీ నేతృత్వంలో మహిళా రిజర్వేషన్లు అమలు : లావు శ్రీకృష్ణదేవరాయలు



ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

డీలిమిటేషన్ పై పలు పార్టీలు పలు సందేహాలు లేవనెత్తాయని ఎపి టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. డీలిమిటేషన్ బిల్లుకు కూడా టిడిపి మద్దతిస్తోందని అన్నారు. శుక్రవారం లోక్ సభలో3 కీలక మహిళా బిల్లుపై చర్చజరిగింది. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. లోక్ సభ స్థానాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుందని, 2011 జనాభా లెక్కల ప్రకారం చేపట్టడాన్ని టిడిపి ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పెంపుపై మహిళలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని, చట్టసభలో మహిళల గొంతుక పూర్తిస్థాయిలో వినిపించే అవకాశం వచ్చిందని తెలియజేశారు. దేశంలో 50శాతం ఉన్న మహిళల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని, మహిళా రిజర్వేషన్ల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని, 131వ రాజ్యాంగ సవరణ గురించి దశాబ్దాలుగా చర్చలు జరుగుతున్నాయని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## పరకాలలో మద్యం తాగించి బీరు సీసాతో పొడిచి... హత్య

పరకాల: వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉండడంతో ప్రియుడితో కలిసి అతడిని పొడిచి దారుణంగా చంపేసిన సంఘటన హన్మకొండ జిల్లా పరకాలలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... సిఎస్ఐ కాలనీలో మడికొండ సుమన్, లావణ్య అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. సుమన్ మెకానిక్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తుండగా లావణ్య మున్సిపల్ కార్మికురాలుగా విధులు నిర్వహిస్తోంది. స్థానికంగా ఉండే ఓ వ్యక్తితో లావణ్యకు పరిచయం ఉండడంతో వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం భర్తకు తెలియడంతో గత కొన్ని రోజుల నుంచి దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్రియుడితో కలిసి ఉండాలంటే భర్తను అడ్డుతొలగించుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. ప్రియుడు గోవిందరావుపేటకు చెందిన వ్యక్తితో ఐదు లక్షల రూపాయలకు సుపారీ ఒప్పందం చేసుకున్నాడు.

# విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

## మహిళా బిల్లుపై పరస్పర విరుద్ధ వాదనలు

## ఎన్నికల ప్రచారంలో బిజీగా టిఎంసి ఎంపిలు

**న్యూఢిల్లీ,**

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ ప్రక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు.

# దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

## మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్

**అమరావతి,**

భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలిపోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# బోట్లు తయారీ కంపెనీని తరిమేస్తారా

## పెట్టుబడులు వస్తే తట్టుకోరా జగన్ గారూ

## ఇదేం రాక్షస మనస్తత్వమో

## లోకేశ్ ఆగ్రహం

**అమరావతి,**

దేశ రక్షణకు అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తే స్వాగతించాల్సింది పోయి.. తరిమేస్తానని జగన్ అనడమేంటని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇదేం రాక్షస మనస్తత్వమని అన్నారు. మత్స్యకారుల పిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి, అడ్డుకుంటాననడం ముమ్మాటికీ సైకోయిజమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తల్లిని తరిమేసి, చెల్లిని గెంటేసిన జగన్‌కు దైవం అంటే భక్తి లేదు.దేశం అంటే ద్వేషం. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు.



ఉద్యోగాలు వస్తున్నాయంటే దోపిడీ అని గగ్గోలు పెడుతున్నారు. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసం నిండి ఉన్నాయి. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేసి, కంపెనీలన్నీ వెళ్లగొడతామంటున్నారు. జగన్ మోహన్‌రెడ్డి సర్.. ఇవేం రాక్షస చేష్టలు అని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు వస్తాయంటే ఉసూరుమంటూ ఏడుస్తారని వ్యంగ్యంగా అన్నారు. రప్పా.. రప్పా నరుకుతాం.. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేస్తాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్‌రెడ్డి? అంటూ వైసీపీ అధినేతను మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా సూటిగా నిలదీశారు. దేశ రక్షణకు అధునాతన బోట్ల తయారీ కంపెనీ రాష్ట్రానికి వస్తే.. స్వాగతించాల్సింది పోయి తిరిమేస్తానంటారా? ఇదేం రాక్షస మనస్తత్వం? అంటూ జగన్ వైఖరిని మంత్రి లోకేశ్ ఎండగట్టారు. మత్స్యకారుల పిల్లలకు వెయ్యికిపైగా ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి అడ్డుకుంటామనడం సైకోయిజమే అవుతుందంటూ జగన్ వ్యక్తిత్వాన్ని మంత్రి లోకేశ్ వివరించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు ఆలస్యం: కారణాలు మరియు కేంద్ర ప్రభుత్వ బాధ్యత


భారతదేశంలో మహిళలకు 33% రాజకీయ రిజర్వేషన్ ఇస్తామని గొప్పగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, ఆ హామీని వెంటనే అమలు చేయకుండా డీలిమిటేషన్ అనే షరతుతో వాయిదా వేయడం తీవ్ర విమర్శలకు గురవుతోంది.



మహిళల సాధికారత పేరుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని చెప్పుకుంటూనే, అమలులో మాత్రం ఆలస్యం చేయడం ప్రజలను ప్రశ్నించేలా చేస్తోంది. డీలిమిటేషన్ పేరుతో ముందుగా జనగణన, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, ఆ తరువాతే మహిళా రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పడం అంటే --- హక్కును ఇప్పుడే ఇవ్వకుండా భవిష్యత్తుకు నెట్టడం. జనగణన ఎప్పుడు పూర్తవుతుంది? డీలిమిటేషన్ ఎప్పుడు జరుగుతుంది? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం లేకపోవడం ఈ బిల్లుపై అనుమానాలను పెంచుతోంది. ఇది కేవలం పరిపాలనా ప్రక్రియ కాదు, రాజకీయ లెక్కల ఫలితం అనే అభిప్రాయం బలపడుతోంది. ప్రస్తుత నియోజకవర్గాల్లోనే రిజర్వేషన్ అమలు చేస్తే, పలువురు అధికార, ప్రతిపక్ష నేతల స్థానాలు మారే అవకాశం ఉంది. ఈ రాజకీయ అసౌకర్యాన్ని తప్పించుకునేందుకే డీలిమిటేషన్‌ను ఒక అడ్డంకిగా చూపుతున్నారని విమర్శకులు అంటున్నారు. 2023లో ఈ బిల్లును తీసుకువచ్చినప్పటికీ, వెంటనే అమలు చేసే ధైర్యం కేంద్రానికి లేకపోవడం గమనార్హం. గతంలోనూ అధికార కూటములు, ప్రతిపక్షాలు రెండూ ఈ అంశంపై పూర్తి స్థాయి నిబద్ధత చూపలేకపోయాయి. కానీ ఇప్పుడు పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ, స్పష్టమైన టైమ్‌లైన్ లేకుండా వాయిదా వేయడం నిజమైన సంకల్పంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మహిళలకు హక్కులు ఇవ్వడంలో ఆలస్యం చేయడం అంటే, వారి రాజకీయ సాధికారతను వెనక్కి నెట్టడమే. హామీలు ఇవ్వడం కాదు, వాటిని అమలు చేయడం ముఖ్యం. మహిళా రిజర్వేషన్ నిజంగా అమలు కావాలంటే, డీలిమిటేషన్ అనే షరతులను పక్కన పెట్టి 2023 ప్రకారము ఆమోదం ఉన్న బిల్లును వెంటనే అమలు చేయాలి...

**గుడిపాటి సైదులు బాబు**






అర్వపల్లి..!

అర్వపల్లి లోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కందుకూరి నాగరాజు సోదరి కసర్లపహాడ్ వాస్తవ్యులు మచ్చ మంగమ్మ-మధు గార్ల కుమారులు,కుమార్తె ల పుట్టు వెంట్రుకలు కార్యక్రమంలో భాగంగా హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నాతి పరుశరాములు గౌడ్,బాలెంల కృష్ణ,కందుకూరి చందు తదితరులు పాల్గొన్నారు..!

# టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు



131 వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడం ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయం...చట్ట విరుద్ధంగా డీ లిమిటేషన్ బిల్లు తెచ్చేందుకు ప్రయత్నించిన బీజేపీ కుట్రలను కాంగ్రెస్ అడ్డుకుంది.బీజేపీ ప్రభుత్వం డి లిమిటేషన్ ను అమలు చేసేందుకు ఉత్తర భారతానికి ఎక్కువ సీట్లు పెంచుకొని రాజకీయ లబ్ది పొందడానికి చేసిన రాజకీయ ఎత్తుగడ దెబ్బతిన్నది..బిల్లు వీగిపోవడం తో బీజేపీ ప్రభుత్వ నియంత పోకడలకు అడ్డు పడింది.

మహిళలకు చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2023 లో తెచ్చిన చట్టానికి కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. ఈ చట్ట సవరణ పేరుతో 2029 లోనే మహిళ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెబుతూ దొంగ చాటుగా డీ లిమిటేషన్ అమలు చేసుకునేందుకు బీజేపీ చేసిన కుట్రలు వీగిపోయాయి.. దేశ వ్యాప్తంగా కుల ఘనన చేసిన తర్వాత చట్ట సవరణ చేయాలని కాంగ్రెస్ చేసిన డిమాండ్ నెగ్గింది..ఇది ప్రజాస్వామ్య విజయం.. మహిళ రిజర్వేషన్లు ఇంతకుముందు కాంగ్రెస్ చట్ట రూపం చేసింది.. బీజేపీ మహిళ వ్యతిరేకి కాబట్టి 2023 లో మహిళ బిల్లు ఆమోదం పొందిన అమలు చేయలేదు.దేశానికి తొలి మహిళ ప్రధాని మంత్రి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది. గతంలోనే ఆమోదం పొందిన మహిళా బిల్లును మళ్లీ తెచ్చిన డి లిమిటేషన్ బిల్లు తో మహిళలకు బీజేపీ అన్యాయం చేసింది. ఎవరితో సంప్రదించకుండా డి లిమిటేషన్ బిల్లు తెచ్చి బీజేపీ మూల్యం చెల్లించుకుంది. మహిళా బిల్లు కు కట్టుబడిన కాంగ్రెస్ దాని అమలు కోసం బీజేపీ పై ఒత్తిడి తెచ్చేందుకు ఉద్యమిస్తూంది



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# స్వతంత్ర పాలస్తీనాతోనే!



మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది.

గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం. తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్%Ô% తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు'%Ô% అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%Ô% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%Ô% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%Ô% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

ముంబయి :


ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.









# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళొరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %సూశ్రీంశీ =ఝు౧% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి :

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.







మీ ఆరోగ్యం - మీ చేతుల్లోనే...
మండుటెండలు తీవ్రం!జాగ్రత్తగా ఉండండి.....
రాష్ట్రంలో ఇప్పటికే 40ᐤఛ పైగా ఉష్ణోగ్రతలు ఇంకా ఎండలు పెరిగే అవకాశం ఉంది....
కావున ప్రజలందరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని కోరుకుంటున్నాను......
నేనావత్ దేవరన్ నాయక్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు




పార్లమెంట్‌లో కర్ణాటక బీజేపీ ఎంపీ తెలంగాణ ఏర్పాటును అవమానిస్తూ మాట్లాడడాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు తీవ్రంగా ఖండించారు. ఇది తెలంగాణ సమాజాన్ని, అమరుల త్యాగాలను కించపరచడమేనని ఆయన విమర్శించారు...




అధ్యాపక వృత్తికి వన్నె తెచ్చి, దేశంలో అత్యున్నతమైన పదవిని అలంకరించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తూ గురువులందరికీ..
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి మరియు మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి (సెప్టెంబర్ 5) సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. ఉపాధ్యాయుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, దేశ అత్యున్నత పదవిని అలంకరించిన ఆయన స్ఫూర్తితో, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న గురువులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.



హైదరాబాద్ :-
నకిరేకల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ గాజుల సుకన్య - శ్రీనివాస్ గారి మనుమడి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన...
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం - పుష్పక్క గారు




హైదరాబాద్ :-
తేది 17-04-2026 (శుక్రవారం) నాడు ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు సీఎల్పీ మీడియా సెంటర్ వద్ద మాట్లాడుతూ :-బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో తెలంగాణ పట్ల కాలకూట విషాన్ని చిమ్మారు.బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పైన సందర్భం వచ్చినప్పుడల్లా విషం కక్కుతోంది.2014 నుంచి 2023 వరకు అనేక సార్లు ప్రధాని మోదీ తెలంగాణ ఏర్పాటు పైన వ్యాఖ్యలు చేశారు."తల్లిని చంపి బిడ్డను బతికించారు" అంటూ తెలంగాణ ఏర్పాటు పైన మోదీ మాట్లాడారు.తేజస్వీ సూర్య అవమానించి, అవహేళన చేస్తున్నప్పుడు బీజేపీ మంత్రులు, ఎంపీలు పార్లమెంటులో ఎందుకు మౌనంగా ఉన్నారు?తెలంగాణ ఏర్పాటు బీజేపీకి ఇష్టం లేదు.కిషన్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి. తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పారిపోయారు.తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి 8 మందిని గెలిపిస్తే అవమానపరుస్తున్నారు.తెలంగాణ ఏర్పాటును అవమానిస్తే ఉద్యమాలు, అమరుల త్యాగాలను అవమానించినట్లే. తెలంగాణను అవమానిస్తున్న బీజేపీకి ప్రజలు పుట్టగతులు లేకుండా చేయాలి.తెలంగాణ ఏర్పాటు ం ఆ నాడు లోక్‌సభలో సుష్మాస్వరాజ్ మాట్లాడింది.



రాచమళ్ళ జగన్మోహన్ గారిని
దళిత రత్న అవార్డు ఇచ్చిన
సందర్భంగా ఘనంగా
సన్మానం చేసిన అభిమానులు







# దళిత రత్న అవార్డు గ్రహీతలకు హెచ్.ఆర్. మోహన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ఘన సన్మాన సభ

నాచారం డివిజన్‌లో దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం
ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలో ఈరోజు దళిత రత్న అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించిన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. నాచారం డివిజన్‌లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ సత్కార సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. తెలంగాణలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు కొరిపాక అంజి మాదిగ గారు, జర్నలిస్టులు సురేష్ గారు, జర్నలిస్ట్ సంతోష్ గారు, తెలంగాణ ఉద్యమకారులు రమేష్ గారు, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ గారు ఎమ్మార్పీఎస్





నాయకులు మనోహర్ విజయ్ గారు ,కార్మిక సంఘ నాయకులు రమేష్ గారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ గారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సన్మాన సభకు ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు వి.ఎస్. ప్రకాష్ రెడ్డి గారు, మాజీ నాచారం డివిజన్ అధ్యక్షులు మరియు మాజీ కౌన్సిలర్ జి. కృష్ణారెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి గారు శ్రీనివాస్ రెడ్డి గారు నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు గారు, జనరల్ సెక్రటరీ మహేష్ యాదవ్ గారు, సీనియర్ నాయకులు మామిడాల రాజిరెడ్డి గారు, నాచారం మహంకాళి టెంపుల్ కమిటీ నెంబర్ బాలరాజు గారు గద్ద క్రాంతి కిషోర్ గారు, శేఖర్ రెడ్డి గారు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లెపల్లి నరేష్ గారు, జనరల్ సెక్రటరీ చిలక నరేష్ గారు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఎండి ఫస్యుద్దీన్ గారు, మహిళా నాయకురాలు పూర్ణిమ గారు, యువ నాయకులు మునీర్ గారు, రేవంత్ గారు తదితరులు పాల్గొన్నారు. అలాగే సామాజిక సేవలో ముందుండే లద్ద మల్లికార్జున్, సుధాకర్, ఎండి సాదిక్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్ ఆర్ మోహన్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు గ్రహీతలు సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తూ, అంబేద్కర్ గారి ఆశయాల సాధనలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం నాచారం డివిజన్‌లో సామాజిక ఐక్యతను మరింత బలపరిచేలా విజయవంతంగా ముగిసింది.
జై భీమ్ । జై కాంగ్రెస్





# ఘనంగా కేసారం లో బేతెస్థ మందిర ప్రతిష్ట

### వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ - కరుణ శ్రీ

### ప్రారంభకులు కేసారం గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ గౌడ్





**సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ :17 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట రూరల్ మండల కేంద్రం కేసారం గ్రామ పరిధిలో శుక్రవారం బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 14 వ బ్రాంచ్ సంఘము నకు ముఖ్య అతిధులుగా పాస్టర్ బి.యస్.రూబెన్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ ప్రార్ధన చేయగా గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ రిబ్బన్ కట్ చేసి మాట్లాడుతూ దేవుని మందిరము ప్రారంభం చేయడం పట్ల సంతోషం గా వున్నదని, చర్చ్ ముందు వీధి లైట్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు.అనంతరం బిషప్ దుర్గం హెప్సిబా (కరుణ శ్రీ ) ఆవిష్కరణ చేశారు ఈ సందర్బంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు సేవా చేయడం గొప్ప భాగ్యమని, ఈ మందిరం 14 వ బ్రాంచ్ సంఘము అనీ ఈ మందిరం ద్వారా గ్రామస్తులకు దేవుని ఆశీస్సులు పొందాలని అందరు సంతోషంగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధన చేశారు.ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు ఏర్పుల క్రిస్టోఫర్,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, చార్లెట్ అనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, పాస్టర్ జయంత్ గజ్వెల్,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు జలగం జేమ్స్, రూరల్ అధ్యక్షులు యల్క ప్రభాకర్,బొక్క ఏలీయా రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం డివిజన్ కమిటీ ఎన్నికలు.



**సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్: 17 (అన్వేషనేత్రం)**

: సూర్యాపేట జిల్లాలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం డివిజన్ కమిటీ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, కార్యదర్శుల సమక్షంలో ఈ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో అధ్యక్షురాలుగా ఎస్. మల్లేశ్వరి,ఉపాధ్యక్షులుగా ఎస్కే జహీరం ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, సహాయ కార్యదర్శిగా విను, సంయుక్త కార్యదర్శిగా ఎస్ కె మీరా ఎన్నికైనట్లు తెలిపారు.ఈ మేరకు సంఘం ప్రతినిధులు ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతరం మర్యాదపూర్వకంగా సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ ను కలిశారు.వెంట జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి పుల్లయ్య తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ విలువలను కాపాడాం -- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**న్యూఢిల్లీ । తేదీ: 17-04-2026**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రాజ్యాంగ విలువలను నిలబెట్టామని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. మహిళల సాధికారతకు తమ పార్టీ కట్టుబడి ఉందని, 2023 మహిళా రిజర్వేషన్ బిల్లుకైతేనే తాము మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు.రాజ్యాంగ పరమైన విధానాలను పక్కనబెట్టి దీజీా ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని ఆయన విమర్శించారు. మహిళల హక్కులను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకోవడం సరికాదన్నారు.=ూా మరియు బీజేపీ సిద్ధాంతాల ప్రకారం మహిళలకు సమగ్ర రక్షణ కల్పించే దృక్పథం కనిపించడం



లేదని ఈ పరిణామాలు సూచిస్తున్నాయని తెలిపారు.మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రత్యేకంగా తీసుకువచ్చి ఉంటే తాము వందశాతం మద్దతు ఇచ్చేవాళ్లమని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధత, పారదర్శకతతో మహిళల హక్కులను రక్షించేలా చట్టాలు రావాలన్నదే తమ డిమాండ్ అని ఆయన పేర్కొన్నారు.

# బీసీ మహిళా బిల్లును వెంటనే అమలు చేయాలి

## జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న.. రాష్ట్ర అధ్యక్షురాలు మంజరి

**అన్వేషనేత్రం ప్రతినిధి ఏప్రిల్ 17:**

తెలంగాణ రాష్ట్రం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మన మంజరి జిల్లా అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నూరి విజయలక్ష్మి న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్న నిర్వహించడం జరిగింది. బీసీ బిల్లు మహిళా బిల్లు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల మహిళలందరూ ఏకమై మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యేలు ఎంపీలు మద్దతు తెలుపుతూ ప్రతి ఒక్కరు అర్థ వ్యక్తం చేశారు.బీసీ మహిళా బిల్లు వెంటనే అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఇప్పటికైనా మహిళల్ని గుర్తించి మహిళల ఓట్లు తీసుకోవడమే కాదు మహిళలకు ఒక అవకాశం కల్పించాలని...బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మంజరి మాట్లాడుతూ జై బిసి జై జై బీసీ..మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు వెళుతున్న బీసీ మహిళలు మహిళ హక్కులు సాధించుకుంటాం సాధించుకునే అంతవరకు నరేంద్ర మోడీ ని వదిలిపెట్టేది లేదు మెడలు వంచి మా హక్కులు మేము సాధించుకుంటామని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ మేము బీసీ బిడ్డలం అందరం బిసి మహిళలు అందరం ఏకమైతాం..బిజెపి అంటే భారత జనతా పార్టీ కాదు బీసీ మహిళల్ని బీసీ హక్కుల్ని లాక్కునే పార్టీ బీసీ మహిళలు తలుచుకుంటే కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ని గద్దె దింపుతాం.ఓట్లు మా ఓట్లు కావాలి కానీ మాకు హక్కులు కల్పించారు.మా హక్కును మేము సాధించుకునే అంతవరకు పోరాటం చేస్తాం బీసీ మహిళ సబ్ కోట అమలు చేయాలి బీసీకి మహిళలకు ద్రోహం చేస్తే వదిలిపెట్టేది లేదు బిసి మహిళ హక్కుల్ని కోట కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నుంచి బిసి సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నూర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణమహోత్సవం మరియు బండ్లు తిరుగు వేడుకలు





**అన్వేషనేత్రం ప్రతినిధి ఏప్రిల్ 17:**

దేవరుప్పుల మండల కేంద్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణమహోత్సవం మరియు బండ్లు తిరుగు వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులతో కలిసి ఆమె కార్యక్రమాన్ని ఆస్వాదించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..




పాలకుర్తి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు మరియు యువతకు గొప్ప అవకాశం...
ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు తన సొంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.
దరఖాస్తు తేదీలు: 16-04-2026 నుంచి 20-04-2026 వరకు
వేదిక: పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం
ఈనెల 21 నుంచి తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్యాచ్‌ల వారీగా శిక్షణ ప్రారంభం.

## రేపు కార్యక్రమ వివరాలు


గౌరవ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు పాలకుర్తి మండల కేంద్రంలో నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు..

సమయ పట్టిక

మధ్యాహ్నం 03:00 -- 04:00 గంటల వరకు
దేవరుప్పుల మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో
సాయంత్రం 04:00 -- 05:00 గంటల వరకు
రాయపర్తి మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో
సాయంత్రం 05:00 -- 06:00 గంటల వరకు
పాలకుర్తి మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో

గమనిక:
అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సమయానికి హాజరుకాగలరు..



RNI.No. TELTEL/2010/32434
# అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# 20 ఏళ్ల రికార్డు మిస్!

వైభవ్ సూర్యవంశీ.. క్రికెట్‌లో ప్రస్తుతం ఇతడో సంచలనం. 15 ఏళ్ల వయసులోనే మేటీ బౌలర్లను ఎదుర్కొంటూ పరుగులు సాధిస్తున్నాడు. తన వయసు పిల్లలు స్కూల్స్‌కు వెళ్తూ.. అండర్ 15, 16 టోర్నీలు ఆడుతుంటే మనోడు మాత్రం సీనియర్ ప్లేయర్లతో ఢీ అంటే ఢీ అంటున్నాడు. బుమ్రా, బౌల్ట్, భువనేశ్వర్ కుమార్, హేజల్ వుడ్ లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ ముందు వరకు కూడా 4 మ్యాచ్‌లలో వరుసగా 52, 31, 39, 78 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ పడుతున్నాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అతనిపైనే అందరి దృష్టి ఉంది. కానీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఒక చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు. గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ కెరీర్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరగడం ఇదేతొలిసారి. 2025 సీజన్‌లో ఒక మ్యాచ్‌లో రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. కానీ, గోల్డెన్ డక్ అవ్వడం ఇదే తొలిసారి. ఇక అదే సమయంలో 20 ఏళ్ల క్రితం నెలకొల్పిన రికార్డును సమం చేయడంలో విఫలం అయ్యాడు. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డును సమం చేసే అవకాశం సూర్యవంశీకి లభించింది. ఈ రికార్డును బ్రాడ్ హాడ్జ్, షాన్ మార్ష్ సంయుక్తంగా కలిగి ఉన్నారు. వారిద్దరూ టీ20 క్రికెట్‌లో 23 ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు సాధించారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 22 ఇన్నింగ్స్‌లలో 901 పరుగులు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ అతనికి 23వ మ్యాచ్. ఇందులో అతను మరో 99 పరుగులు చేస్తే, 20 ఏళ్ల నాటి రికార్డును సమం చేస్తాడు. అయితే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటవ్వడంతో అరుదైన అవకాశాన్ని మిస్ చేసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించిన సన్‌రైజర్స్, ప్రత్యర్థికి 217 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు) మరోసారి నిలకడ ప్రదర్శించాడు. అనంతరం రాజస్తాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు చెరో 4 వికెట్లతో రాజస్తాన్ రాయల్స్ నడ్డి విరిచారు. ఈషాన్ మలింగకు 2 వికెట్లు దక్కాయి. డెనొవాన్ ఫెరీరా (69) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రవీంద్ర జడేజా (45) రాణించాడు. వీరిద్దరు మినహా రాజస్థాన్ బ్యాటింగ్ పేకమేడలా కుప్పకూలింది.



# సన్ రైజర్స్‌కు మరో భువీ దొరికేశాడు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో సోమవారం అద్భుతం చోటు చేసుకుంది. ఐపీఎల్ మొదలై ఇప్పటికే 18 ఏళ్లు పూర్తయ్యింది. ప్రస్తుతం 19వ సంవత్సరం నడుస్తుంది. ఈ 19 ఏళ్లలో ఇప్పటి వరకు నమోదు కానీ ఒక అద్భుతం సోమవారం జరిగింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన పోరులో సన్ రైజర్స్ హైదరాబాద్ యువ పేసర్ ఈ ఘనతను సాధించాడు. ఒకప్పుడు సన్ రైజర్స్ హైదరాబాద్‌కు బౌలింగ్ టీమ్ అనే పేరు ఉండేది. తక్కువ స్కోర్లను కూడా డిఫెండ్ చేసుకునే నైపుణ్యం ఉండేది. అయితే గత నాలుగైదేళ్ల కాలంలో పరిస్థితులు మారిపోయాయి. ఈ ఐపీఎల్ ఆరంభానికి ముందు వరకు కూడా లీగ్‌లో అత్యంత బలహీనమైన బౌలింగ్ ఏదంటే ప్రతి ఒక్కరు సన్ రైజర్స్ హైదరాబాద్ అని చెప్పారు. అందుకు తగ్గట్లే తొలి 4 మ్యాచ్‌ల్లోనూ సన్ రైజర్స్ ఆటతీరు కనిపించింది. తొలి 4 మ్యాచ్‌ల్లో 3 సార్లు సన్ రైజర్స్ హైదరాబాద్ 200కు పైగా పరుగులు చేసింది. అయితే కేవలం ఒక్కసారి మాత్రమే డిఫెండ్ చేసుకోగలిగింది. మిగిలిన 2 సార్లు ఓడింది. దాంతో సన్ రైజర్స్ హైదరాబాద్ 250 కొట్టినా గెలవదనే ప్రచారం మొదలైంది. అయితే రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన పోరుతో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌కు కొత్త ఊపు వచ్చింది.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన పోరు ద్వారా సన్ రైజర్స్ తరఫున ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు అరంగేట్రం చేశారు. ఈ ఇద్దరిని కూడా గతేడాది జరిగిన మినీ వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది. ఈ ఇద్దరు కూడా తమ డెబ్యూ మ్యాచ్‌లో డ్రీమ్ స్పెల్ వేశారు. ప్రఫుల్ హింగే అయితే తొలి ఓవర్లోనే 3 వికెట్లు తీశాడు. ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ మొదటి ఓవర్లో 3 వికెట్లు పడటం ఇదే తొలిసారి. ప్రఫుల్ హింగేలో మరో భువనేశ్వర్ కుమార్ ఛాయలు కనిపించాయి. బంతిని స్వింగ్ చేస్తున్నాడు. డెక్‌ను గట్టిగా హిట్ చేస్తున్నాడు. బౌన్స్‌ను రాబడుతున్నాడు. భువీలో లేని వేగం ప్రఫుల్ హింగేలో కనిపించింది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్ తొలిసారి 140 కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ప్రఫుల్ హింగే 4 వికెట్లు తీసి ఔరా అనిపించాడు.ప్రఫుల్ హింగేలో మరో భువనేశ్వర్ కుమార్ ఛాయలు కనిపించాయి. బంతిని స్వింగ్ చేస్తున్నాడు. డెక్‌ను గట్టిగా హిట్ చేస్తున్నాడు. బౌన్స్‌ను రాబడుతున్నాడు. భువీలో లేని వేగం ప్రఫుల్ హింగేలో కనిపించింది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్ తొలిసారి 140 కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ప్రఫుల్ హింగే 4 వికెట్లు తీసి ఔరా అనిపించాడు.మొన్నటి వరకు వీక్ అనుకున్న పేస్ బౌలింగ్.. ఇప్పుడు బలంగా కనిపిస్తుంది.

# 19ఏళ్ల ఐపీఎల్ హిస్టరీలో చరిత్ర సృష్టించిన ప్రఫుల్

అరంగేట్ర యువ పేసర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ అద్భుత ప్రదర్శనతో సొంతగడ్డపై ఆరెంజ్ ఆర్మీ అద్భుత విజయం నమోదు చేసింది. ఆల్?రౌండ్? షోతో ప్రత్యర్థి రాజస్థాన్?ను 57 పరుగుల తేడాతో చిత్తు చేసింది. 216 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అయితే సన్?రైజర్స్? సూపర్ విక్టరీ ఘనత ప్రఫుల్, సాకిబ్?కే దక్కుతుంది. ఐపీఎల్? కెరీర్?లో ఆడుతున్న తొలి మ్యాచ్?లోనే ఈ రేంజ్? ప్రదర్శన చేసిన ప్రఫుల్, సాకిబ్ అసలు ఎవరు అని ఫ్యాన్స్? నెట్టింట వెతుకుతున్నారు. 24 ఏళ్ల ప్రఫుల్ మహారాష్ట్రకు చెందిన బౌలర్. అతడు తన అరంగేట్ర ఐపీఎల్ మ్యాచ్‌లో తొలి ఓవర్లోనే మూడు వికెట్లు పడగొట్టి ఐపీఎల్?లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రఫుల్ హింగ్ ముఖ్యంగా ఫుల్ ఫామ్?లో ఉన్న వైభవ్ సూర్యవంశీతో సహా ధ్రువ్ జురెల్, ప్రిటోరియస్?ను పెలియన్ చేర్చి, 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. గతంలో ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నాయి. కానీ, మూడు వికెట్లు పడగొట్టింది మాత్రం ప్రఫులే. సాకిబ్ హుస్సెన్ బిహార్?కు చెందిన క్రికెటర్. గతేడాది జరిగిన మినీవేలంలో అతడిని సన్?రైజర్స్ రూ.30 లక్షల కనీస ధరకు దక్కించుకుంది. 2024లో కేకేఆర్ సాకిబ్?ను కొనుగోలు చేసినా బరిలో దింపలేదు. దీంతో సాకిబ్ సత్తా చాటుకోవడానికి ఇన్నేళ్లు పట్టింది. గతేడాది జరిగిన డొమెస్టిక్? లీగుల్లో సాకిబ్ బుల్లెట్ లాంటి బంతులు సంధించి బ్యాటర్లకు వణుకు పుట్టించాడు. దీంతో సన్?రైజర్స్ మేనేజ్?మెంట్ దృష్టిలో పడ్డాడు. ఇక ఐదో మ్యాచ్?లో అవకాశం దక్కించుకున్న అతడు ఈ ఛాన్స్?ను రెండు చేతులా అందింపుచ్చుకున్నాడు. అతడి టాలెంట్? ప్రపంచానికి చాటుకున్నాడు. ప్రస్తుతం ఈ ఇద్దరి పేర్లు క్రీడావర్గాల్లో హాట్ టాపిక్?గా మారిపోయాయి. ఈ మ్యాచ్?తో ప్రఫుల్, సాకిబ్ అరుదైన లిస్ట్?లో చోటు దక్కించుకున్నారు. ఐపీఎల్ అరంగేట్రంలోనే 4 వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో నిలిచారు. ఇప్పటిదాకా ఈ ఘనత ఐదుగురు బౌలర్లు సాధించారు. గతంలో షాదాబ్ జకాతి, అశ్వని కుమార్, పాల్ వాల్థాటి ఈ ఫీట్ సాధించారు. వీళ్లంతా ఈ ఘనత అందుకున్ననాటికి అన్?క్యాప్డ్ ప్లేయర్లు కావడం విశేషం. సన్?రైజర్స్ నిర్దేశించిన 217 భారీ ఛేదనలో బలమైన బ్యాటింగ్ లైనప్? ఉన్న రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. డొనోవన్ ఫెరీరా (69), రవీంద్ర జడేజా (40) కీలక ఇన్నింగ్స్ ఆడారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



## సినిమా CINEMA

# ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

## భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి

రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.




అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సర్ మరో అవకాశం ఇవ్వండి

## బుచ్చిబాబు పోస్ట్.. వైరల్

ప్రస్తుతం అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ పెద్దితో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది. వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా రామ్‌చరణ్ 'ఎస్క్వైర్ ఇండియా' కు ఇంటర్వ్యూ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోల్లో చరణ్ స్టైలిష్ లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. దీనికి దర్శకుడు బుచ్చిబాబు చేసిన కామెంట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'సర్.. మరో అవకాశం ఇవ్వండి' అని సరదాగా కామెంట్ చేశారు. ఈ చిన్న కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీంతో 'పెద్ది' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రానుందని వార్తలు మొదలయ్యాయి. గ్యాంగ్‌స్టర్ సినిమా తీయమంటూ అభిమానులు కూడా రిప్లైలు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పెద్దిపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ఈ సినిమాలోని పాటలు ఆదరణను సొంతం చేసుకోవడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434